# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 65 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 27 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనిత రెడ్డి


## ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

### కేంద్ర కేబినేట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం): ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు.



# భారత్‌లో విమానాల తయారీ

### హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్-రష్యా సంస్థ ఒప్పందం

### దేశంలో రెండు ఇంజిన్లు కలిగిన ఎస్‌జే-100 విమానాల తయారీ-

### రష్యాకు చెందిన ప్రభుత్వరంగ సంస్థ యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్‌తో ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)

రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతమైన వేళ ప్రయాణికుల విమానం తయారీకి భారత్ సిద్ధమైంది. రెండు ఇంజిన్లు కలిగిన ఎస్‌జే-100 విమానాలను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేయనుంది. ఈ మేరకు రష్యాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పోరేషన్‌తో ఒప్పందం చేసుకుంది. విమానాల విడిభాగాలు, హెలికాప్టర్ల తయారీలో అభివృద్ధిపథంలో సాగుతున్న భారత్ పూర్తిస్థాయి ప్రయాణికుల విమానాల తయారీ దిశగా ముందడుగు వేసింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఎస్‌జే-100 విమానాలను తయారీ కోసం రష్యాకు చెందిన ప్రభుత్వరంగ సంస్థ యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పోరేషన్‌తో ఒప్పందం చేసుకుంది. దేశంలో ప్రయాణికుల విమానం తయారీకి సంబంధించిన మొదటిప్రాజెక్టు ఇదే కానుంది. గతంలో ఏవీఆర్‌వో హెచ్‌ఎస్-748 విమానాలను 1961లో తయారు చేసినప్పటికీ, 1988లోనే ఆ ప్రాజెక్టు ముగిసింది. అయితే వాటిని వాయుసేన కోసం ఉపయోగించారు. ఉడాన్ పథకం కింద స్వల్ప దూర ప్రయాణాలకు ఎస్‌జే-100 విమానాల తయారీ గేమ్ ఛేంజర్ కానుంది. దేశవ్యాప్తంగా విమానసేవల విస్తరణకు కేంద్రం ఉడాన్ పథకాన్ని ప్రారంభించింది. ఎస్‌జే-100విమానాల తయారీ దేశీయ విమానయాన రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలకనుందని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ పేర్కొంది. పౌరవిమానయాన రంగంలో ఆత్మనిర్భర్ భారత్ కలను సాకారం చేసే దిశగా అడుగుపడినట్లు తెలిపింది. ఎస్‌జే-100 విమానాల తయారీ ప్రైవేటు రంగాన్ని బలోపేతం చేయటంతోపాటు విమానయాన రంగం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించింది.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ





### టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం

### ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు

### ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే

### సినీకార్మిక సంఘం సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)

ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ

..మిగతా 2లో



# హరీష్ రావుకు పితృవియోగం

### తండ్రి సత్యానారాయణ కన్నుమూత

### బావకు నివాళి అర్పించి.. అక్కను ఓదార్చిన కెసిఆర్

### కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి

### సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్



హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో

..మిగతా 2లో

# అగ్రనేతల లొంగుబాటు

### మావోయిస్టులకు భారీ దెబ్బ

### డిజిపి శిశధర్ ఎదుట లొంగిపోయిన నేతలు

### పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు

### లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)



మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ నమస్తేలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ

మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్టాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు.



# పాలమూరు-రంగారెడ్డిపై రేవంత్ నిర్లక్ష్యం

### సొంత జిల్లాకు అన్యాయం

### జిల్లా ప్రజలు రేవంత్‌ను క్షమించరు

### జాగృతి జనంబాటలో కవిత డిమాండ్

మహబూబ్‌నగర్, 28 (నమస్తే ఉదయం)

సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో

..మిగతా 2లో

# కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు

### బీజేపీ ఎంపీ అర్వింద్

### రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారు

### కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర

### తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)



ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కవిత చేపట్టిన 'జనం బాట' యాత్రపై ఆయన తీవ్రంగా స్పందించారు. "అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. కవిత 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు దారితీస్తుందని, మూడు నాలుగేళ్లలో ఆమె ఆశయం నెరవేరుతుందని ఎద్దేవా చేశారు. గతంలో కాంట్రాక్టర్లు ఆమె వేధింపులకు భయపడి పారిపోయారని ఆరోపించారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదగకూడదనే కుటిల ఆలోచనతోనే కల్వకుంట్ల కుటుంబం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపిందని విమర్శించారు. ఒక తరాన్ని మొత్తం అణగదొక్కిన చరిత్ర వారిదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను వెంటనే ఆమోదించాలని బీజేపీ తరఫున మండలి ఛైర్మన్‌కు లేఖ రాస్తున్నట్లు అరవింద్ తెలిపారు. "రేవంత్ రెడ్డికి, కవితకు మధ్య ములాఖత్ ఏంటి? ఆమె రాజీనామాను ఎందుకు ఆమోదించడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కవితతో రేవంత్ రెడ్డి కొత్త పార్టీ పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిద్దరూ బిజినెస్ పార్ట్‌నర్లు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.

# హరీష్ రావుకు పితృవియోగం

మొదటి పేజీ తరువాయి...

తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధ్కైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెశిశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

మొదటి పేజీ తరువాయి...



పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బస్తి బాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

# విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

## విద్యుత్ ఏ.ఈ పీరు నాయక్

కూకట్‌పల్లి,అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)బస్తీ లో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపడమే తన ధ్యేయం అని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. విద్యుత్ కోతలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంచె నిర్మాణాలు ఏర్పాట్లు ఇతర సమస్యలను అధిగమించేందుకు గాను విద్యుత్ ఏ.ఈ పీరు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తి బాట కార్యక్రమంలో మంగళవారం పాపిరెడ్డి నగర్ బస్తీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి వారితో కలిసి బస్తీలో సమస్యలను వారికి వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఏ.ఈ హామీనిచ్చారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని బస్తీ వాసులకు సూచించారు. అదే విధంగా విద్యుత్ అధికారులు స్పెషల్ డ్రైవ్ పేరుతో సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావడం పట్ల బస్తి వాసుల తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహా దారుడు మరేళ్ల శ్రీనివాస్, అర్.తిరుపతిరెడ్డి, ప్రభాకర్, కే లత, కె యాదగిరి, శరత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరాచారి, రాజు, వెంకటేష్, శ్రీనివాస్ మేస్త్రి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



డిజిపి శివధర్ రెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# నా నియోజకవర్గంలో అధికారులు ప్రోటోకాల్ పాటించటం లేదు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### డిజిపి శశిధర్ రెడ్డికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం) మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే 2025 జూలై 15న అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చోటుచేసుకున్న ప్రోటోకాల్ ఉల్లంఘన వివాదం,శాంతి భద్రతా చర్యల పురోగతి,కౌకూర్ ఫార్చ్యూన్ ఎంక్లేవ్ కాలనీ వాసులపై నమోదైన కేసు పునఃపరిశీలన అంశాలను డిజిపి శివధర్ రెడ్డితో వివరంగా చర్చించారు.ఎమ్మెల్యే ప్రజలపై అనవసరమైన కేసులు నమోదు చేయకుండా, న్యాయబద్ధంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై పోలీసు డిజిపి బి. శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, జె ఎ సి వెంకన్న , కాలనీ వాసులు గౌతమ్ రాయ్ భుజంగరావు, సత్య, వినోద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డిపై రేవంత్ నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండిరగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజ్కెన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్కైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక త్తటెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్- ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండిరగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.







# రాజేంద్రనగర్‌లో ఇండిగో ఎయిర్‌హోస్టెస్ ఆత్మహత్య..

రాజేంద్రనగర్,అక్టోబర్28(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎయిర్‌హోస్టెస్ ఆత్మహత్య చేసుకున్నారు.ఇండిగో విమానయాన సంస్థకు చెందిన ఎయిర్హోస్టెస్ జాహ్నవి తన గదిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ సంఘటన అక్టోబర్ 24న రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని ప్రొవిదెంట్ (కెన్వార్త్)అపార్ట్మెంట్లో జరిగినప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలిని జమ్మూకు చెందిన జాహ్నవిగుప్తాగా గుర్తించారు.సంఘటన జరిగిన సమయంలో జాహ్నవిగుప్తాతో పాటు ఇద్దరు సహోద్యోగులు, మరొక స్నేహితుడు ఉన్నారు.రాజేంద్రనగర్ శివరాంపల్లిలోని ప్రొవిదెంట్ (కెన్వార్త్)అపార్ట్మెంట్లో జాహ్నవి రాత్రి స్నేహితులకుతో కలిసి పార్టీ చేసుకున్నట్లు సమాచారం.ప్రాథమిక దర్యాప్తు ప్రకారం...ఇండిగోలో కెప్టెన్‌గా పనిచేస్తున్న మహిళ స్నేహితురాలిలో ఒకరు ఫ్లాట్‌లో ఉన్నారని తెలిసింది.ఆ బృందం రాజేంద్రనగర్ ప్రొవిదెంట్ (కెన్వార్త్)అపార్ట్మెంట్,లోని ఫ్లాట్‌లో పార్టీ చేసుకున్నారు.తరువాత తన గదికి వెళ్లిన ఆమె ఉరివేసుకుని కనిపించింది.ఈ సంఘటన తర్వాత ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ,జాహ్నవి మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. జాహ్నవి గత కొన్ని నెలలుగా నిరాశతో ఉన్నట్లు తల్లి చెప్పినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు"రూంలో ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు.ఆమె మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.కుటుంబం ఎటువంటి అనుమానం వ్యక్తం చేయలేదు.ఈ మెరుగు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# మొంథా తుపాను..శంషాబాద్ నుంచి ఏపీకి వెళ్లాల్సిన18 విమానాలు రద్దు

శంషాబాద్,అక్టోబర్28(నమస్తే ఉదయం)మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిన18 విమానాలు రద్దు అయ్యాయి. వాతావరణం అనుకూలించని కారణంగా శంషాబాద్ నుంచి విజయవాడ, విశాఖ, రాజమండ్రికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విజయవాడ,విశాఖ,రాజమండ్రి నుంచి శంషాబాద్‌కు రావాల్సిన విమానాలు కూడా రద్దు అయ్యాయి.మొంథా తుపాను కారణంగా విమాన సర్వీసులను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు.ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్,ఇండిగో విమానాలను రద్దు చేశారు.ఈ క్రమంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మొంథా తుపాను కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో భారీగా ఈదురుగాలులు వీస్తున్నాయి.పరిస్థితి అల్లకల్లోలంగా ఉంది. అక్కడక్కడ భారీ వృక్షాలు నేలకూలాయి.పలు రోడ్లు ధ్వంసం అయ్యాయి.

# భక్త జనసంద్రమైన కురుమూర్తి.. ఘనంగా ఉద్దాల ఉత్సవం







దేవరకద్ర(చిన్న చింతకుంట) అక్టోబర్ 28(నమస్తే ఉదయం) పేదల తిరుపతి అయిన కురుమూర్తి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి ఉద్దాల(పాదుకలు) ఉత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా పరిధిలోని చిన్న చింతకుంట మండలంలోని పేదల తిరుపతి శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పల్లమర్రి గ్రామం నుండి ఉద్దాల్ ( చాట ) బయలుదేరి నెల్లికొండి గ్రామం మీదుగా వడ్డేమాన్ గ్రామానికి చేరుకున్నాయి. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం అక్కడ్నుంచి ఊకచెట్టు వాగుపై తిర్మలాపూర్ గ్రామం మీదుగా శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదానానికి చేరుకున్నాయి. ఉత్సవాలను చూడటానికి భక్తులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దారి పొడవునా ఆయా గ్రామాల్లో భక్తులు దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకోగానే ప్రత్యేక పూజల అనంతరం ఉద్దాలను గుట్టపైకి తీసుకెళ్లి, భక్తుల సందర్శనార్థం ఉద్దాలను ఉద్దాల మండపంలో ప్రతిష్ఠించారు. ఉద్దాల మహోత్సవాన్ని చూసేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు తెలంగాణ, ఏపీ, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మూడు లక్షల మంది భక్తులు తరలివచ్చారు. దీంతో దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. ఉత్సవాల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.







# ఘనంగా ప్రారంభమైన పేదల తిరుపతి
# శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు


ఉద్దాల ఊరేగింపులో భారీ భక్తి జనసంద్రం



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జిఎంఆర్


స్వామి వారి ఉద్దాలను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జిఎంఆర్

### భక్త జనసంద్రమైన కురుమూర్తి.. ఘనంగా ఉద్దాల ఉత్సవం

### శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర ( చిన్నచింతకుంట) అక్టోబర్ 28 ( నమస్తే ఉదయం) పేదల తిరుపతి అయిన శ్రీ కురుమూర్తి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి ఉద్దాల(పాదుకలు) ఉత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా పరిధిలోని చిన్న చింతకుంట మండలంలోని పేదల తిరుపతి శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పల్లమర్రి గ్రామం నుండి ఉద్దాల్ ( చాట ) బయలుదేరి నెల్లికోండి గ్రామం మీదుగా వడ్డేమాన్ గ్రామానికి చేరుకున్నాయి. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం అక్కడ్నుంచి ఊకచెట్టు వాగుపై తిర్మలాపూర్ గ్రామం మీదుగా శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదానానికి చేరుకున్నాయి. ఉత్సవాలను చూడటానికి భక్తులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దారి పొడువునా ఆయా


శ్రీ కురుమూర్తి స్వామి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్, కవితా రెడ్డి దంపతులు


భక్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్


ఆలయం ఆవరణలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

గ్రామాల్లో భక్తులు దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకోగానే ప్రత్యేక పూజల అనంతరం ఉద్దాలను గుట్టపైకి తీసుకెళ్లి, భక్తుల సందర్శనార్థం ఉద్దాలను ఉద్దాల మండపంలో ప్రతిష్ఠించారు. ఉద్దాల మహోత్సవాన్ని చూసేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు తెలంగాణ, ఏపీ, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మూడు లక్షల మంది భక్తులు తరలివచ్చారు. దీంతో దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. ఉత్సవాల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.


రబి సాగు పై వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ డీలర్స్ తో సమీక్షా చేస్తున్న జిల్లా కలెక్టర్

## సాఫిగా రభి సాగు అవ్వాలి

### రైతులు ఇబ్బంది పడొద్దు

### అందుబాటులో సరిపడా యూరియా ఉండాలి

### జిల్లాకు కొత్త రేక్ పాయింట్‌గా నాగిరెడ్డిపల్లి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం): జిల్లాలో రబి సాగు సాఫిగా అవ్వాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రబి సాగు నేపథ్యంలో యూరియా పంపిణి ప్రణాళిక మీద.. వ్యవసాయ అధికారులతో,ఫర్టిలైజర్ షాప్ యజమానుల, డీలర్ లతో మంగళ వారం కలెక్టర్ ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రధానంగా పండే పంటలు అయిన వరి (1,98,000 ఎకరాలు) మొక్కజొన్న (21,800 ఎకరాలు) పంటల ఆధారంగా ఈ యాసంగి సీజన్‌లో రైతులకు సమయానికి, సరైన పద్ధతిలో ఎరువులు అందాలన్నారు. గ్రామాలకు సమీపంలోని ఎరువుల దుకాణాలకు ట్యాగ్ చేసి, నియంత్రిత పంపిణీ వ్యవస్థను అమలు చేయాలన్నారు. రైతు వారీగా యూరియా అమ్మకాలపై పరిమితులు విధించి, అధిక కొనుగోళ్లు నివారించాలన్నారు. రైతు రిజిస్టర్‌ను నిర్వహించి, ప్రతి రైతు తీసుకున్న ఎరువుల వివరాలను పర్యవేక్షించాలన్నారు. మండల, డివిజన్ వారీగా యూరియా కేటాయింపులు అవసరానుసారం నిర్ణయించాలన్నారు. ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు వారి పరిధిలో ఉన్న పంటల స్థితిగతుల ఆధారంగా ఇవ్వాలన్నారు.బేసల్ డోస్‌లో కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.కొత్త రేక్ పాయింట్ ఏర్పాటుపై చర్చిస్తూ, జిల్లాకు కొత్త రేక్ పాయింట్‌గా నాగిరెడ్డిపల్లి కేటాయించడం జరిగిందని, వరంగల్ రేక్ పాయింట్ చింతపల్లికి మారిన కారణంగా ఈ మార్పు జరిగిందన్నారు. నాగిరెడ్డిపల్లి రేక్ పాయింట్‌లో త్వరితగతిన ఇండెంట్లు సమర్పించి ఎరువులను జనగామ జిల్లాకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదనంగా, రోడ్ మూవ్‌మెంట్ ద్వారా యూరియా సరఫరా చేసే అవకాశాన్ని కూడా పరిశీలించి, రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, అసిస్టెంట్ డైరెక్టర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపయ్య, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌ఎచ్ అధికారుల తో సమీక్షా చేస్తున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

## త్వరగా నేషనల్ హైవే (ఎన్‌ఎచ్) భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం): జనగామ, దుద్దెడా మీదుగా వెళ్లే నేషనల్ హైవే (ఎన్‌ఎచ్) 163 బి కి సంబందించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలిని.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. భూసేకరణ మీద అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బెన్న లోమ్, ఎన్‌ఎచ్ అధికారుల తో మంగళ వారం %శ్రీ%మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్ అండ్ బి, ఎన్‌ఎచ్ అధికారులు సమన్వయము గా పని చేస్తూ, ఎన్‌ఎచ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. సకాలంలో రోడ్డు నిర్మాణాలు జరిగేలా అలాగే సంబంధిత వారికి నష్ట పరిహారం చెల్లించే విధంగా అధికారులు పని చేయాలన్నారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్న లోమ్, ఆర్డీఓ గోపిరామ్, కలెక్టరెట్ ఏఓ శ్రీకాంత్, ఆర్ అండ్ బి ఈఈ రవీందర్ , డి ఈ రాజరం, ఏ ఈ స్వప్న పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


ఓపెన్ హౌస్ ను ప్రారంభించి, డీసీపితో వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం): ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గాయత్రీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు.ఈ ఓపెన్ హౌస్ విక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, అలాగే బాంబు డిస్పాజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. తమ కుటుంబ క్షేమం కన్నా, సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఏసీపీ పండేరి చేతన్ ఐపిఎస్, సిఐ సత్యనారాయణరెడ్డి, ఎస్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదల నివారణకు- విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలు

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

### స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ పిటీషన్ ఎంక్వైరీలో భాగంగా గ్రామాల సందర్శన తప్పనిసరి.




గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం) జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకి విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటును ఏర్పాటు చెయ్యాలని, ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూడా పిటిషన్ ఎంక్వైరీలో భాగంగా గ్రామాలకు వెళ్లాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతను కలిగి ఉండాలని, పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలని, బాధితులందరినీ ఒకే విధంగా చూడాలని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు.ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.అదే విధంగా కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా %చీఎ%- 44 ను కవర్ చేస్తున్న పోలీస్ స్టేషన్ లు అన్ని విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు.మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు.యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ డీఎస్పీ. మొగిలయ్య, ఎస్.బి ఇన్స్పెక్టర్ రవి, సిఐ గద్వాల్ శ్రీను , సిఐ అలంపూర్ రవి బాబు, సిఐ శాంతినగర్ టాటా బాబు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, డిసిఆర్బి ఎస్సై బి. స్వాతి, మరియు ఐటీ కోర్ ఎస్సై సుకుర్, డిసిఆర్బి, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.


మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శింస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి.

## మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం): మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నేత తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాదులోని వారి స్వగృహంనకు వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపి హరీష్ రావును,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## టిఆర్పి జనగామ జిల్లా అధ్యక్షురాలుగా చెరుకూరి మౌనిక యాదవ్



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం): బీసీల రాజ్యాధికారం కోసం ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) జనగామ జిల్లా అధ్యక్షురాలుగా నన్ను నియమించినందుకు పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్సీ కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సుదగాని హరి శంకర్ గౌడ్, మాదం రజిని కుమార్ యాదవ్ లకు, పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికకు సహకరించిన శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని బాధ్యతగా స్వీకరిస్తూ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ బీసీల రాజ్యాధికారం, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అందరితో మమేకమై ప్రతి ఒక్కరిని కలుపుకొని శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.


జూబ్లీహిల్స్‌లో వినూత్నంగా ఐరన్ చేస్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

## కాంగ్రెస్ గెలుపు... జూబ్లీహిల్స్‌కి అభివృద్ధికి మలుపు

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### నవీన్ యాదవ్ గెలుపుకోసం బట్టలు ఐరన్ చేస్తూ వినూత్న ప్రచారం

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28(నమస్తే ఉదయం): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళలో కాంగ్రెస్ ప్రచారం కొత్త ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోరుతూ బోరబండా డివిజన్‌లోని సరోజిని నగర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , స్థానిక ప్రజల్లో విశేష ఆకర్షణగా నిలిచారు. సాధారణ రాజకీయ పద్ధతులకన్నా భిన్నంగా సరోజిని నగర్‌లో బట్టలు ఐరన్ చేస్తూ, ప్రజలతో కలిసిపోతూ, వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. అక్కడి ప్రజల మనసులు గెలుచుకున్నారు.. ప్రచారంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి అమ్మ చేయి గుర్తుకు మీ వోటు వేసి, మన నవీన్ యాదవ్ అన్నను బారీ మెజారిటీతో గెలిపించండి, అంటూ కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మన జూబ్లీహిల్స్ ప్రజలందరికీ నేను ఒక్క మాట చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షం. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రాష్ట్రం దూసుకుపోతుందని నవీన్ యాదవ్ కూడా ప్రజల్లోంచి వచ్చిన మనిషి. ఆయన గెలుపు అంటే జూబ్లీహిల్స్‌కి అభివృద్ధి కి మలుపు అని. ప్రతి ఇంటికి వెళ్లి, ప్రతి ఓటును కాంగ్రెస్‌కి వేయించాలంటూ మనందరం కలిసికట్టుగా కష్టపడదామని పిలుపునిచ్చారు. ప్రచారంలో సరోజిని నగర్ ప్రాంత మహిళలు, ముస్లిం సోదరులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజలు కూడా ఈసారి నవీన్ యాదవ్ నే గెలిపిస్తాం, కాంగ్రెస్ జెండా ఎగిరిస్తాం, అంటూ నినాదాలు చేశారు.. స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇలా ప్రజల్లోకి వచ్చి ప్రచారం చేయడం మాకు కొత్త ఉత్సాహం ఇచ్చిందని. ఈ సారి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## పేదల దేవుడు శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తులు

### స్వామి ప్రధాన ఘట్టం ఉద్దాల ఊరేగింపుకు భారీగా తరలిన వచ్చిన భక్తులు

### ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

దేవరకద్ర (చిన్న చింతకుంట) దేవరకద్ర నియోజకవర్గం లో పేదల దేవుడుగా కొలిచే శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి జాతర లో ఉద్దాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు కార్తీకమాసంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవటం ఆనవాయితీ. మంగళవారం ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగిన ఉద్దాల ఘట్టం వీక్షించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బ్రహ్మోత్సవాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కవితా రెడ్డి దంపతులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉద్దాల ఊరేగింపులో భక్తులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అభివాదం చేస్తూ కొండపైకి మెట్ల ద్వారా ఎక్కి ఉద్దాలను దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... శ్రీశ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ ఉత్సవాలలో పరిసర ప్రాంతాల ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏవివి పురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా
# పెద్దింటి సింహాద్రి, జనరల్ సెక్రెటరీగా కలమట వెంకటరావు

### శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి,అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల ఏవివి పురం కాలనీలో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ స్థానిక ఎన్నికలలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పెద్దింటి సింహాద్రి, జనరల్ సెక్రటరీగా కలమట వెంకటరావు ఘనవిజయం సాధించారు. కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తిమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కాలనీ అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీగా గెలుపొంది జనసైనికులు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తిమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బొమ్మ రెడ్డి ప్రేమ్ కుమార్ వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో ప్రేమ కుమార్ మాట్లాడుతూ"ఈ విజయం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు, ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయడం ద్వారా మాత్రమే మనం నిజమైన ప్రజా సేవకులమవుతాం" అని తెలిపారు. అనంతరం విజయం సాధించిన నేతలకు శాలువాలు తో సన్మానిస్తూ భవిష్యత్తులో మరింత బలంగా ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, జనసేన నాయకులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ రఘునందన్‌రావుతో రాజేంద్రనగర్ బిజెపి మహిళా మోర్చా నాయకురాళ్లు

# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి గెలుపు కోసం రాజేంద్రనగర్ మహిళా నాయకురాళ్ళు ప్రచారం

జూబ్లీహిల్స్, అక్టోబర్ 28(నమస్తే ఉదయం) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి గెలుపు కోసం రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి నాయకురాళ్లు నియోజకవర్గం పరిధిలోని రెహమత్ నగర్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మంగళవారం రహమత్ నగర్ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఎం వనిత రెడ్డి,భువనేశ్వరి,అరుంధతి, అంబిక లు పాల్గొన్నారు.



కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న బిజెపి నాయకురాళ్ళు



అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు..

# పార్కు స్థలాలను పరిరక్షిస్తాం

### డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) అక్టోబర్ 28 (నమస్తే ఉదయం) మంగళవారం వెంకటాపురం రామచంద్రపురం హౌసింగ్ కాలనీ లోగల పార్కును అన్యాక్రాంతం కాకుండా చూడాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసులు వినతి పత్రాన్ని అందించారు. వెంకటాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదురుగా గల పార్కులో భారీ షెడ్డు నిర్మించుటకు సన్నహాలు జరుగుతున్నాయని తెలుసుకున్న కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్కు ఎదురుగా "పార్కు సేవ్" అనే నినాదంచేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందించినట్టు చెప్పారు. పరిస్థితులను తెలుసుకొని ఇతర నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు చేపట్టాలని వినతిపత్రం ద్వారా డిప్యూటీ కమిషనర్ ను కోరినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ పార్క్ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపడతామని చెప్పారన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్థలాలలో ఎలాంటి అక్రమ నిర్మాణాలకు తావివ్వకుండా ముందస్తు అన్ని చర్యలు చేపట్టి అట్టి స్థలాలను ప్రజలకు ఉపయోగకరంగా మారుస్తానని కమిషనర్ వెల్లడించారని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మల్లేష్ గౌడ్ , రాజు ,విజయ చారి ,శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, మురళి, కార్తీక్ గౌడ్, రాజశేఖర్, సురేందర్ రెడ్డి, సంతోష్ గౌడ్, మహేందర్, భాగ్య, రత్నకుమారి, బాలమణి, శారద తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ నీటిని శుభ్రం చేయిస్తున్న నాయకులు

# శివరాంపల్లి శ్రీ క్రిష్ణానగర్ కాలనీలో కొత్తగా డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేయాలి

బుద్వేల్, అక్టోబరు 28 (నమస్తే ఉదయం) : శివరాంపల్లి శ్రీ క్రిష్ణానగర్ కాలనీలో ఇళ్ల మద్య మ రుగునీరు నిలువ ఉండకుండ నూతనంగా డ్రైనేజీ పైపు లైన్ పనులు చేపట్టాలని బీజేపీ రం గారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ కోరారు. చిన్నపాటి వర్షానికే శ్రీ క్రిష్ణానగర్ కాలనీలో మ రుగునీరు పొంగి ఇళ్లలోకి వస్తుందని స్థానికులు చెబుతున్నారని గుర్తు చేశారు. మంగళవారం సైతం కాలనీలో మురుగునీరు నిల్వ ఉండగా, కాలనీకి చెందిన బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షుడు తిరుమలేశ్, మహిళ మోర్చా నాయకురాలు అంబిక ల తో కలసి జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసి మురుగునీటిని బస్తీలోనుంచి తొలగించడం జరిగిందన్నారు. బస్తీలోకి మురుగునీరు వచ్చి చేరకుండ కావాల్సిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కొత్త డ్రైయిన్ లైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు.



# దిల్‌షుక్ నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం, బాలా నగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో పెండింగ్ లో ఉన్న పనులపై స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని తన కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు కలిసి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిల్ఖుష్ నగర్ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ హుస్సేన్, సభ్యులు ముక్తార్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ రంగారెడ్డి జిల్లా 4వ మహా సభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న ఎస్ రామ్మోహన్, చైతన్య తదితరులు

# నవంబరు 10,11 తేదీలలో కాటేదాన్‌లో సీఐటీయు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలు

బుద్వేల్, అక్టోబరు 28 (నమస్తే ఉదయం) : నవంబరు 10,11వ తేదీలలో కాటేదాన్ లో నిర్వహిం చనున్న సీఐటీయు రంగారెడ్డి జిల్లా 4వ మహ సభలను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామ్మోహన్ రావు, అధ్యక్షుడు జి.చైతన్య, కోశాధికారి ముస్తాఫ లు అన్నారు. సీఐటీయు రంగారెడ్డి జిల్లా 4వ మహసభల వాల్ పోస్టర్ ను మంగళవారం కాటేదాన్ లోని సీఐటీయు కార్యాలయంలో ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలో సీఐటీయు కు బలమైన సంఘం గా గుర్తింపు ఉందన్నారు. కార్మికుల కోసం, అన్ని వర్గాల ప్రజల కోసం సీఐటీయు ముందుండి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పెంటయ్య, కేశంపేట్ రామస్వామి, ఎల్బీనగర్ రామస్వామి, జంగయ్య, నేనావత్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



శివరాంపల్లి ప్రశాంత్ కాలనిలో అధ్వాన్నంగా తయారైన రోడ్లు

# సారూ మా రోడ్డు వేయించండి

### అధికారులకు శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ వాసుల మొర

బుద్వేల్, అక్టోబరు 28 (నమస్తే ఉదయం) : శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో రోడ్లు అధ్వాన్నంగా తయారైనాయి. రోడ్డు నెంబర్ 9లో రోడ్డు వేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు సం వత్సరం క్రితం దరఖాస్తు చేసుకున్నా నేటికి పనులు ప్రారంభించలేదు. పనులు పొందిన కాం ట్రాక్టర్ చేతులెత్తేయడంతో అధికారులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. రోడ్లు గుంతలు పడి నడవడానికి కూడా వీలు లేకుండ తయారైనాయి. శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ రోడ్డు బాగు చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ దృష్టికి పలు మార్లు తీసుకువెళ్లడం జరిగిందని, కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ ను కలసి విన్నవించుకున్నామని కాలనీ వాసులు చెబుతున్నారు. ప్రశాంత్ కాలనీ రోడ్డు నెంబర్ 9 లో రూ.152 లక్షలతో రోడ్డు వేయడానికి టెండర్లు పిలిచారని గుర్తు చేశారు. టెండర్లు పొందిన రాజు అనే కాంట్రాక్టర్ పనులు మాత్రం చేయడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు పనులు చేపట్టాలని కోరారు.



# జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలి

### రహమత్ నగర్ బూత్ కోఆర్డినేటర్ గాదె శివ చౌదరి

కూకట్‌పల్లి, అక్టోబర్ 28 (నమస్తే ఉదయం) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని రహమత్ నగర్ బూత్ కోఆర్డినేటర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఎన్నికలలో భాగంగా రహమత్ నగర్ డివిజన్ లో నవీన్ యాదవ్ కోసం రహమత్ నగర్ బూత్స్ కోఆర్డినేటర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివా చౌదరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె శివ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి, సంక్షేమాలు జనంలోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు మరవవద్దని, ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్లు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇంటింటి ప్రచారంలో బూత్ ఏజెంట్లకు, ఓటర్లకు యువ నాయకుడు శివ చౌదరి వివరించారు. ఓడిపోయే పార్టీలకు ఓట్లు వేసి ఓటు వృధా చేసుకోవద్దని, జూబ్లీహిల్స్ లో అభివృద్ధి జరగాలంటే, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ ను గెలిపించాలని శివ చౌదరి కోరారు.

# బియ్యం ఎగుమతులపై దృష్టి సారించాలి



బియ్యం ఎగుమతులపై జరిగిన మేధో మధన సదస్సులో పాల్గొన్న అధికారులు

బుద్వేల్, అక్టోబరు 28 (నమస్తే ఉదయం) : బియ్యం ఎగుమతులపై మంగళవారం రాజేం ద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆగ్రి హబ్ లో మేధో మ ధన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, పౌర సరఫరాల శాఖ లు సంయుక్తం గా ఈ సదస్సు ను ఏర్పాటు చేశారు. పౌరసరఫరాల శాఖ కమిషన్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి.గోపి, పౌర సరఫరాల శాఖ సంచాలకులు హనుమంత్ కొండివా, అదనపు సంచాలకులు రోహిత్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం, వరల్డ్ ఫుడ్ ఫౌండేషన్ అవార్డు గ్రహీత డాక్టర్ సమరేందు మహంతి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బియ్యం ఎగుమతులతోనే అధిక నిలువల సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఓ అభిప్రాయానికి వచ్చారు. రాష్ట్రంలో నానాటికి వరి ఉత్పత్తులు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక వినియోగం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా, కేంద్రానికి కేటాయించిన కోటా పోను దాదాపు గా 50లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు మిగులుతున్న నేపథ్యంలో వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలన్న అంశంపై ఈ సదస్సు నిర్వహించారు. ప్రపంచం మొత్తం మీద 6 కోట్ల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరుగుతుండగా, భారత దేశం వాటా 40శాతం గా ఉందని సదస్సులో పేర్కొన్నారు. బియ్యం దిగుమతుల్లో ఫిలిప్పైన్స్ దేశం 10శాతం దిగుమతులు చేసుకుంటుందన్నారు. తెలంగాణ లో బియ్యం ఉత్పత్తి 2014 నుంచి 2024 వరకు మూడు రెట్లు పెరిగిందని సమరెందు మహంతి తెలి పారు. ఈ ఏడాది సుమారు రెండు కోట్ల మెట్రిక్ టన్నుల బియ్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉం దన్నారు. ఇందులో రాష్ట్ర అవసరాలకు 50లక్షల మెట్రిక్ టన్నులు పోగా, అధిక నిల్వలు మిగిలి పోతాయని, వీటిని ఆఫ్రికా, ఆసియా దేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశాలు ఉన్నాయని మహంతి తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733